నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

శుక్రవారం 15 డిసెంబర్ 2023 | FRIDAY, DECEMBER 15, 2023 | MEDAK | పేజీలు PAGES : 8





గురువారం శాసనసభలో ప్రమాణస్వీకారం చేస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి

# దైవసాక్షిగా..

## ప్రమాణ స్వీకారం చేసిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు

- దుబ్బాక ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రమాణస్వీకారం
- మొదటిసారి శాసనసభకు ఎన్నిక

8

తెలంగాణ రాష్ట్రంలో కొలువుదీరిన మూడో శాసనసభలో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ అధ్యక్షతన దుబ్బాక ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. వీరిద్దరూ అసెంబ్లీలో తొలిసారి అడుగుపెట్టారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి పదేండ్ల కాలం (రెండుసార్లు) మెదక్ ఎంపీగా కొనసాగారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సూచనల మేరకు వీరు దుబ్బాక, జనగామ అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేసి భారీ మెజార్టీతో విజయం సాధించారు. – దుబ్బాక/చేర్యాల, డిసెంబర్ 14:



సమావేశంలో మాట్లాడుతున్న సంగారెడ్డి ఎస్పీ రూపేశ్

# పోలీసుశాఖ ప్రతిష్టను పెంచాలి

6

- ప్రతిఒక్కరికీ కంప్యూటర్‌పై అవగాహన ఉండాలి
- ఫ్రెండ్లీ పోలీసులమని ప్రజలకు భరోసానివ్వాలి
- సంగారెడ్డి, జహీరాబాద్ సబ్ డివిజన్ల దర్బార్‌లో సంగారెడ్డి ఎస్పీ రూపేశ్

- ఉమ్మడి జిల్లాలో 90 వేల ఎకరాల్లో సాగు
- క్వింటాలు ధాన్యానికి రూ.3వేల పైనే..
- క్వింటాలు బియ్యం రూ.5,200 పైమాటే..
- పాత బియ్యానికి ధర మరింత ఎక్కువే
- రైతుల వద్ద కొనేందుకు వినియోగదారుల ఆసక్తి



# సన్నాలకు భలే డిమాండ్

## రికార్డు స్థాయిలో సన్న బియ్యం ధరలు



మిగతా పేజీల్లో..

ఏ ఫంక్షన్ వచ్చినా.. కార్యం ఏదైనా సన్న బియ్యం వండాల్సిందే. నేటి కాలంలో సన్నబియ్యం లేనిదే ముద్ద దిగడం లేదంటే అతిశయోక్తి కాదు. అందుకే మార్కెట్‌లో సన్నబియ్యానికి భలే డిమాండ్ ఏర్పడింది. దీంతోపాటు సన్నరకాల ధాన్యం పండించే రైతులు కూడా మంచి లాభాలు గడిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సన్నరకం ధాన్యానికి డిమాండ్ ఎక్కువగా ఉన్నది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా చూస్తే సన్నరకం ధాన్యం 80 నుంచి 90 వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఎకరానికి 20 నుంచి 25 క్వింటాళ్ల వరకు ధాన్యం వస్తున్నది. ఒక క్వింటాలు సన్నరకం ధాన్యం రూ.3 వేల నుంచి రూ.3,200 వరకు ధర పలుకుతున్నది. క్వింటాలు బియ్యం రూ.5 వేల నుంచి రూ.6,000 వరకు విక్రయిస్తున్నారు. – సిద్దిపేట, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



జెండా ఊపి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్

# దివ్యాంగులకు క్రీడాపోటీలు

సిద్దిపేటలో ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్

- క్రీడలతో దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది
- 10నుంచి 16 ఏండ్లు మధ్య జూనియర్ విభాగంలో..
- సీనియర్ విభాగంలో 17 నుంచి 35 ఏండ్ల మధ్య..
- ఉత్సాహంగా పాల్గొన్న దివ్యాంగులు

6



పరుగుపందెంలో పాల్గొన్న దివ్యాంగులు